بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 21.09.2018 (Telugu)**

## వార్షిక సభ జర్మని, బెల్జియం విజవంతంగా జరిగినవి
## సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా స్వయంగా పాల్గొన్నారు
## వివిధ దేశముల నుండి వచ్చిన అహ్మది, అహ్మదియేతర, ముస్లిమేతరుల విశ్వాసపూరిత అభిప్రాయములు

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 21.09.2018 తేదీన – (బెల్జియం సభాప్రాంగణము), బ్రెసెల్స్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

కొద్ది రోజుల క్రితం వార్షిక సభ జర్మని, బెల్జియంలో పాల్గొను అనుగ్రహము అల్లాహ్ తఆలా కల్పించెను. రెండు సభలు కూడ అల్లాహ్ తఆలా కృపానుసారము చాలా విజవంతమైనవి. జర్మని జమాఅత్‌లో సభల నిర్వహణ చాలా వరకు క్రమబద్ధమైనది. చుట్టు ప్రకల గల తూర్పు యూరప్ ప్రజలతో పాటు ఇతర దేశముల నుండి కూడ సభలో పాల్గొనుటకు ప్రజలు వచ్చుచున్నారు. ఈ సంవత్సరం కొన్ని ఆఫ్రికా దేశముల నుండి ప్రజలు సభలో పాల్గొన్నారు. మన సభలలో పాల్గొన్న ఇతర వ్యక్తులపై మంచి ప్రభావము పడుతుంది. దానిని తెలుపుతారు కూడ. సభ ఏర్పాట్లను, సభ వాతావరణమును అతిథులు చాలా ప్రశంసించారు. ఇక్కడికి వచ్చినందుకు మాకు ఇస్లాం నిజమైన బోధన తెలిసినదని అన్నారు. ప్రతి సేవకున్ని, ప్రతి అధికారున్ని, ప్రతి అహ్మదీని సభలో పాల్గొని వీరి కర్మలు ఎలా యున్నాయని వీరు చాలా నిశితంగా పరిశీలిస్తారు. బోధన మంచిగున్నను దానిని నమ్మేవారి కర్మలు మంచిగ లేకున్నచో ఆ బోధన ప్రభావము మంచిగా పడదు. కనుక సభ సేవకులు, పాల్గొనువారందరు మౌనంగా ప్రచారములో పాల్గొంటున్నారు. ముస్లిమేతరుల మెదడులో ఇస్లాం గురించి చెడు ప్రభావము, రక్షణలను దూరము చేయుచున్నారు. ముస్లిముల హృదయములలో నామమాత్రపు పండితులు తప్పుడు ప్రచారము చేయుచున్న, అపోహలు కలిగించుచున్న దానిని దూరము చేయుచున్నవారగుదురు. జమాఅత్ ఎక్కడున్నా, ఎక్కడిదైనా ఇతరులపై మంచి ప్రభావము వేయుచున్నది, ప్రచారమునకు కారణమగుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిసలాతు వస్సలాం బైఅత్ చేసిన మన స్థితులను మెరుగుపరచుకోవలసిన అవసరమున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రెండు సభలలో సేవలందించు సేవకులకు కూడ నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. జర్మనిలో కూడ, బెల్జియంలో కూడ వారు తమ తమ సామర్థ్యము, ప్రతిభ మేరకు సభలో పాల్గొన్న అతిథులకు సేవలందించారు. అక్కడ పాల్గొన్న అహ్మదీయులు కూడ కృతజ్ఞతలు తెలుపవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందించుటకు తమను తాము సమర్పించినవారు విభిన్న తరగతులు, మనస్థత్వము కలిగినవారుంటారు. అల్లాహ్ తఆలా సేవలందించుటకు అనుగ్రహించినందుకు సేవకులు కూడ కృతజ్ఞతలు తెలుపవలెను. భవిష్యత్తు కొరకు తమను తాము సిద్ధము చేసుకోవలెను. కనిపించిన లోపములు, బలహీనతల గురించి రాబోవు సంవత్సరములలో ఎలా దూరము చేసుకోవాలో ఆలోచించుకోవలెను. నిర్వహకులు, అధికారులు ప్రత్యేకంగా తమ ప్రణాళికల గురించి ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఏర్పాటు చేసుకున్న ఎర్రటి (ఫిర్యాదుల) పుస్తకములో తమ లోపములన్నిటిని నమోదు చేసుకోవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను కొందరి అతిథుల అభిప్రాయములను ప్రస్తావించెదను. సభ ప్రభావము కేవలం అహ్మదీయులపైనే పడక ఇతరులపై కూడ పడును.

బోసిన్యా నుండి ఒక అహ్మదియేతర మస్జిద్ ఇమామ్ వచ్చియుండిరి. వారిట్లనిరి. అహ్మదీయుల మధ్య కొంత సమయము గడిపిన తరువాత ఇస్లాం నిజమైన బోధనను సరియైన రీతిలో మీరే ప్రచారము చేయుచున్నారని నేను చెప్పగలను. ఇంకా వారిట్లనిరి. విచారము! ముస్లిములు ప్రాపంచిక, ధార్మిక విద్యలో చాలా వెనుకబడియున్నారు.

కాని అహ్మదియ్య జమాఅత్ ఖిలాఫత్ ఆధ్వర్యములో ధార్మిక విద్యా ప్రచారము కొరకు ఎంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయుచున్నది. ముస్లిములు కోల్పోయిన వైభవమును తిరిగి తీసుకొచ్చుటకు ప్రయత్నించుచున్నది.

మోంటీ నీగ్రూకు చెందిన ఒక తక్కువ చూపు గల వ్యక్తి ఇట్లనిరి. నాకు చూపు సరిగ్గా లేదు. కాని ఈ సభలో పాల్గొని నేను మొత్తం హృదయ కనులతో చూచినాను. ఈ సభ ద్వారా ఆత్మ దాహము తీర్చుకొని తిరిగిపోవుచున్నాను. మా దేశములో ప్రజలు ధర్మము, మతము నుండి చాలా దూరమున్నారు. ఆధ్యాత్మికత ఏమిటో మాకు తెలియదు. కాని దేవుడున్నాడని నేను సభ సమయమున తెలుసుకున్నాను. అతని శుభములు ఇక్కడ శాంతి, సంరక్షణ, ఆత్మ సంతృప్తి రూపంలో ఇవతరించుచున్నట్లు నేను భావించితిని. అందులో నేను కూడ కొంత భాగము పొందాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంవత్సరం జర్మని సభకు బల్గారియా నుండి 56 మందితో కూడిన బృందము వచ్చెను. అందులో 31 మంది జమాఅతేతర అతిథులుండిరి. వారితో నా భేటి జరిగినది. బృందములో వున్న ఒక మహిళ తమ అభిప్రాయములను ఇట్లు తెలిపిరి. నేను చాలా కార్యక్రమాలలో పాల్గొన్నాను. కాని అహ్మదియ్య జమాఅత్ సభలో ఆధ్యాత్మిక వాతావరణముండెను, చాలా శాంతియుత వాతావరణముండెను. ప్రజల హృదయములో మా కొరకు ప్రేమాభిమానముండెను. వారి నేత్రములతో వారి విశ్వాసము తెలుస్తుండెను. వారెంత పుణ్యులో అంచనా అగుచుండెను. వర్తమాన ఖలీఫా ఉపన్యాసములు నా హృదయమును చాలా ప్రభావితం చేసెను. ప్రసంగము జరుగుచున్నప్పుడు నేను రోధించుచుంటిని. ఇప్పుడు నా క్రొత్త జీవితం మొదలైనట్లు అనిపించుచుండెను. శేష జీవితమును ఈ విషయముల వెలుగులో గడుపుటకు నేను ప్రయత్నింతును. ఈ ఆధ్యాత్మిక వాతావరణముతో లబ్ధి పొందుటకు నాకు అవకాశమిచ్చినందుకు నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

ఒక క్రైస్తవ మతస్థురాలైన క్రేసి మీరా అను మహిళ ఇట్లనిరి. నేను నా భర్త, పిల్లలతో కలిసి సభలో పాల్గొన్నాను. ఇంతటి చక్కటి ఆతిథ్యము నేనెన్నడు చూడలేదు. తల్లిదండ్రుల, గౌరవము, పిల్లల శిక్షణ గురించి చాలా విషయములు నేర్చుకున్నాను. వాటిని నేను జీవితములో భాగముగా చేసుకుంటాను. పురుషులు మహిళలను గైరవించుచున్న తీరును చూచి చాలా ఆశ్చర్యము కలిగినది. క్రైస్తవులలో స్త్రీల పట్ల ఇంత గౌరవము, మర్యాద నేను చూడలేదు. కృతజ్ఞలతో మీ కొరకు ప్రార్థన చేస్తాను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇందులో పురుషుల కొరకు కూడ ఒక గుణపాఠమున్నది. సభ రోజులలోనే కాక సదా వారి హృదయములో అల్లాహ్ తఆలా మనకు అందించిన బోధన ప్రకారము స్త్రీల పట్ల గౌరవముండవలెను. ఒక ముస్లిం ముహమ్మద్ యూసుఫ్ గారిట్లనిరి. జమాఅత్‌నకు వ్యతిరేకంగా చాలా విషయములు నేను విని వుంటిని. సభ వాతావరణమును చూచిన తరువాత నా హృదయములో గల అన్ని రకాల అనుమానములు తొలగిపోయినవి. నలువైపుల మేలు, ఖుర్ఆన్, హదీస్ బోధన యుండెను. ప్రేమ అందరికి ద్వేషము ఎవరితో లేదను (నినానదము) నన్ను చాలా ప్రభావితం చేసెను. ప్రతి చోట శాంతి యుండెను. ప్రత్యేకంగా వర్తమాన ఖలీఫా ఉపన్యాసము జరుగుచున్నప్పుడు చాలా సంతృప్తి కలిగెను. ఇక నేను అహ్మదియ్యత్‌లో చేరుతానని సభ సమయమున నిర్ణయించుకొంటిని. ఇక ముందు నేను జమాఅత్ సందేశమును ప్రజలకందిస్తాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. లిటోవియా నుండి ఒక వైద్య విద్యార్థి వచ్చియుండెను. వారిట్లనిరి. వార్షిక సభ జర్మనిలో పాల్గొనుట నా కొరకు చాలా పెద్ద సత్కార విషయము. ఇది గట్టి విశ్వాసము, సంతృప్తి చెందిన ఆత్మల యజమానులు, సోదరభావము గల శాంతియుత ప్రజల సభ అని నేను భావించితిని. ప్రతి ఒక్కరు పూర్తి శ్రద్ధతో ప్రసంగములను వింటున్న, తమ పనిలో నిమగ్నమై యున్న విషయము నాకు చాలా ఆశ్చర్యము కలిగించెను.

నిటోవియా నుండి వచ్చిన ఒక అహ్మదియేతర పాకిస్తాని వ్యక్తి సభలో పాల్గొనెను. ఇక్కడ చూచినంత ప్రేమానురాగము, గౌరవము, మర్యాద, ఆతిథ్యమును నేను నా జీవితంలో ఎన్నడు చూడలేదు. దీని ద్వారా ముస్లిమేతరు లందరిపై చాలా మంచి ప్రభావము పడునని నాకు చాలా సంతోషం కలిగెను. నేను నా వర్గమును నిజమైనదని అనాలా లేక అహ్మదిజ్య జమాఅత్‌ను నిజమైనదని అనాలా నేను ఆలోచించక తప్పడం లేదు. నా వెంట కొందరు

ముస్లిమేతర మిత్రులు కూడ వుండిరి. ముస్లిముల ఈ ప్రవర్తనలు అనగా అహ్మదియ్య జమాఅత్ వారికిచ్చిన గౌరవ మర్యాదలను చూచి వారు చాలా ప్రభావితమైనారు. ప్రతి ఒక్కరు ప్రేమ, అనురగాము, గౌరవము, మర్యాదతో మాట్లాడినారు, సూచనలిచ్చారు. ఇంత పెద్ద సభను ఇంత అందంగా నిర్వహించారు. నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

వ్యవసాయ విశ్వవిద్యాలయము లిటోవియాకు చెందిన ఒక శ్రీలంకన్ లెక్చరార్ సభలో పాల్గొన్నారు. అహ్మదియ్య జమాఅత్ చాలా ప్రేమించే జమాఅత్ అని నేను ఈ వేడుక ద్వారా తెలుసుకున్నాను. నేనీ జమాఅత్‌ను చాలా ప్రశంసించదలచితిని. మీ జమాఅత్ నిర్వహణ ప్రతిభను చూచి ఆశ్చర్యమునకు గురి కాక తప్పలేదు. మీరు ప్రపంచమును సరియైన దిశలో నడిపించగలరని ఈ విషయము స్పష్టము చేయుచున్నది.

లిటోవియా నుండి మరొక విద్యార్థిని మొదటి సారి వచ్చారు. ఒక ఇస్లామీయ కార్యక్రమములో మొదటి సారి పాల్గొన్నారు. వారిట్లనిరి. నాకు ఆహారము మొదలగు అన్ని మంచిగానే అనిపించినవి. ప్రజలు చాలా మంచి ప్రవర్తనలు కలిగివుండిరి. విధులు నిర్వహించుచున్న మహిళలు ఎల్లప్పుడు చిరునవ్వుతో కలిసేవారు. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నందుకు ఇస్లాం గురించి నా అభిప్రాయములన్నియు మారిపోయినవి. ఈ ప్రపంచము గురించి మంచిని ఆశించేవారు ఇప్పటికి కొందరున్నారని తెలుసుకొని నాకు ఆనందము కలిగినది.

కొసోవో నుండి వచ్చిన ఒక న్యాయవాది ఇట్లనిరి. ఈ ఏర్పాట్లను చూచిన తరువాత ప్రతి ఒక్కరు ఖిలాఫత్ విధేయతలో నిమగ్నమై పనిచేయుచున్నట్లు అనిపించినది. వర్తమాన ఖలీఫా రూపంలో జమాఅత్‌నకు లభించిన ఉనికి ప్రేమలో ఈ విధేయత మొత్తం కనిపించుచున్నది. వర్తమాన ఖలీఫాతో భేటి అయ్యే అవకాశము లభించినది. జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి ఖిలాఫత్ దారములో ఒదిగిపోయెను. కొసోవోలో కూడ ఇటువంటి ఇజ్తిమాలు నిర్వహిస్తారు. కాని ఈ సభలో పాల్గొన్న తరువాత వ్యక్తిపై ఒక భిన్నమైన స్థితి ఏర్పాటగును. ప్రతి రంగు, జాతికి చెందిన ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి అవసరాల మేరకు వారికి సేవలందించబడెను. కొసోవో బృందములో ఒక ఫిజిక్స్ ప్రొఫెసర్ ఆర్బర్ గారిట్లనిరి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడ గుమికూడడం, వారి అవసరాలను తీర్చడం నా కొరకు నమ్మదగని విషయం. ప్రతి ఒక్కటి ఒక క్రమంలో ఎలా నడుస్తున్నదో, అవసరాలను ఎలా పూర్తి చేయుచున్నారో సభలో పాల్గొని చూచితిని. ప్రతి పనికి ఒక సేవకుడు నియమించబడెను. వంటశాలను సందర్శించే అవకాశము లభించెను. అక్కడ ఒక వ్యక్తితో భేటి అయినాను. అతడు గత 22 సం॥ల నుండి ఉల్లిగడ్డలు కోస్తున్నాడు. గత 22 సం॥ల నుండి అతని దగ్గర ఒకే కత్తి వున్నది. ఎందుకనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిరాబె రహిమహుల్లాహ్ ఆ కత్తిని ముట్టుకొని, ఉపయోగించిరి. ఈ విషయము వలన వారిపై మంచి ప్రభావము పడెను.

మరొక మిత్రులు ముహమ్మద్ అక్బర్ గారిట్లనిరి. ప్రపంచమును మార్చి వేసే మహ్దీ అవతరిస్తాడని మేము చిన్నప్పటి నుండి వింటున్నాము. మేము అతని రాకకు నిరీక్షించుచున్నాము. మేము నిరీక్షించుచున్న మహ్దీ వచ్చి వెళ్లిపోయాడని, అతని ఖలీఫాల (ఉత్తరాధికారుల) పరంపర కొనసాగుతున్నదని మేమిప్పుడు మొదటి సారి వింటున్నాము. కనుక నేనిప్పుడు జమాఅత్ సాహిత్యమును పఠించెదను. నాకు సంతృప్తి కలుగునని నేను ఆశించుచున్నాను.

ఒక హంగ్రీ ప్రొటెస్టెంట్ చర్చి పాద్రి ఇట్లనిరి. నేను క్రైస్తవుడనైనను మీ సభలో పాల్గొన్నందుకు నా విశ్వాసమునకు తాజాదనము లభించును, నేను ఉత్తేజము పొంది తిరిగి వెళ్లిపోతాను.

హంగ్రీలోని రిఫ్యూజి క్యాంపులో విధులు నిర్వహించే ఆవార్గా గారిట్లనిరి. సభ ఎటువంటి సందర్భమనగా మానవుడు ఒక గొప్ప వ్యక్తిని దర్శించినప్పుడు ఆశ్చర్యముతో పాటు లోపల ఒక రకమైన వణుకు పుట్టును. పూర్తిగా ఇదే విధంగా మీరు నినాదాలు చేయుచున్నప్పుడు ఇమామ్ ఆదేశించును, మీరు ఏదో ఒక అద్భుతం చేస్తారని, మేము నిరీక్షించుచున్నామని నేను భావించేవాడిని. మొదట్లో చాలా భయమేసింది. హంగ్రీలో ఇంతటి పెద్ద సమూహమునకు అవకాశమే లేదు. వంద మంది గుమికూడినా వివాదమేర్పడును. కాని వేలాది మందితో కూడిన

ఇంతటి శాంతియుత సమూహామును నేనెన్నడు చూడలేదు.

లిథోవేనియా నుండి 50 మందితో కూడిన బృందము వచ్చెను. వారిలో 40 మంది జమాఅతేతర మిత్రులుండిరి. పది మంది అహ్మదీయులుండిరి. ఒక మహిళ ఇట్లనిరి. సభ జరుగుచున్నప్పుడు నేను జమాఅత్‌లో ఒక భాగమని భావించితిని. సమానత్వము, ఇతరుల సేవ గురించి ఈ సభ బోధించును. దాని ప్రత్యక్ష ఉదాహరణ ఈ సభలో కనిపించెను.

తాజకిస్తాన్ నుండి ఒక జమాఅతేతర వ్యక్తి రహీమ్ గారిట్లనిరి. వీరు రాజకీయ నాయకులు కూడ. సభలో మొదటి సారి పాల్గొను అవకాశము నాకు లభించినది. అహ్మదియ్య జమాఅత్‌ను చాలా దగ్గరి నుండి గమనించే అవకాశము లభించినది. సేవకులందరి స్ఫూర్తి నా కొరకు ఆదర్శం. రాత్రింబవళ్ళు పని చేయుచున్నారు. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాతో భేటి అయినప్పుడు నా మెదడులో ఉత్పన్నమగుచున్న అనేక ప్రశ్నలకు సమాధానము లభించినది.

అల్బానియా నుండి వచ్చిన ఒక మిత్రులు బర్ఖ్ గారిట్లనిరి. నేను అహ్మదియ్యత్‌నకు బద్ధ వ్యతిరేకిగా వుంటిని. నా సోదరుడు నా స్నేహితుడు అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. నా సోదరునికి అహ్మదియ్యత్ పట్ల ద్వేషము ఏర్పడాలని నేను తీవ్రంగా శ్రమించితిని. తుదకు ఇద్దరం దుఆ చేద్దాం, సత్యవంతుడు విజయము సాధించునని మేము నిర్ణయించుకొంటిమి. వరుసగా దుఆలు చేసిన తరువాత నేను తీసుకునే నిర్ణయము అసంపూర్తిగా వుండకూడదని మొదట వెళ్లి నా స్వంత కనులతో వార్షిక సభ చూడాలని, వర్తమాన ఖలీఫాను దర్శించాలని నిర్ణయించుకొంటిని. అందకే నేను గత సంవత్సరం సభలో పాల్గొన్నాను. కనుక నాకు కొంత మేరకు సంతృప్తి కలిగినది. అయినను కొంత కలత వుండెను. తుదకు నిర్ణయం తీసుకునే సమయం రానే వచ్చెను. నాకు వర్తమాన ఖలీఫా ముఖము కనిపించినది. నా చూపు పడగానే నా శత్రుత్వమంతా, అనుమానాలన్ని మటుమాయమైపోయెను. ఇక నిరాకరించుటకు నాకు అవకాశము లేనే లేదు. అందుకే సభ నుండి తిరిగి వచ్చిన తరువాత నేను బైఅత్ పత్రమును పూరించితిని.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ తరువాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. మొదటి జనాజ సయ్యద్ హసనాత్ అహ్మద్ కెనడా గారిది. 27 ఆగస్టు తేదీన 92 సంవత్సరముల వయసులో మృతి చెందారు. انالله وانا اليه راجعون- హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ డా॥ సయ్యద్ షఫీ అహ్మద్ పరిశోధకులు ని॥ ఢిల్లీ-సయ్యదహ్ ఖురైష తాహిర్ ఉర్ఫ్ బేగం షఫీ గారి కుమారులు వీరు. రెండవ జనాజ ముబారక షౌకత్ గారిది. హాఫిజ్ ఖుద్రతుల్లాహ్ మాజీ ముబల్లిఘ్ హాలేండ్, ఇండోనేషియా గారి సతీమణి వీరు. 8 సెప్టెంబర్ తేదీన 94 సం॥ల వయసులో మృతి చెందిరి. انالله وانا اليه راجعون- గౌ॥ బాబు అబ్దుల్లతీఫ్ గారి కుమార్తె వీరు. మూడవ జనాజ చౌధ్రి ఖాలిద్ సైఫుల్లాహ్ ఆస్ట్రేలియా జమాఅత్ ఉపాధ్యక్షుల గారిది. 16 సెప్టెంబర్ తేదీన 87 సం॥ల వయసులో మృతి చెందిరి. انالله وانا اليه راجعون-

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................